క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ జగదీశ్వర్‌ప్రసాద్

అన్నపురెడ్డిపల్లి: యువతీ, యువకులు 18 ఏళ్లు నిండగానే ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జగదీశ్వర్‌ప్రసాద్ సూచించారు. స్థానిక తహసీల్‌లో శుక్రవారం ఆయన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌ఓలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈనెల 26, 27వ తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటే బీఎల్‌ఓలకు కొత్త ఓటరుగా దరఖాస్తులతో పాటు చేర్పులు, మార్పుల కోసం దరఖాస్తులు ఇవ్వొచ్చని తెలిపారు. జెడ్పీటీసీ భారత లాలమ్మతో పాటు వనమా గాంధీ, బాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌గా వెంకన్న

అశ్వాపురం: సమాచార హక్కు రక్షణ చట్టం మండల కన్వీనర్‌గా మల్లెలమడుగుకు చెందిన బచ్చలకూరి వెంకన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా వెంకన్న శుక్రవారం మాట్లాడుతూ సమాచార హక్కు రక్షణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

అర్హులందరికీ గృహలక్ష్మి వర్తింపజేయాలి

భద్రాచలంఅర్బన్: ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న అన్నివర్గాల ప్రజలకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్‌రాజ్ డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1970కు ముందు నుంచి నివసిస్తున్న వారినే అర్హులుగా ప్రకటించడం సరికాదన్నారు. ఇకనైనా ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజలకు మిగతా పథకాల మాదిరిగానే గృహలక్ష్మి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేవంలో నాయకులు రవి, కనకరాజు, జయరాజు, యేసు, దశంబాబు, రామకష్ణ. నరేష్, శ్యాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంలో చేరిక



పార్టీలో చేరిన వారితో నాయకులు

చర్ల: మండలంలోని గుంపెన్నగూడెం, కేశవాపురం గ్రామాలకు చెందిన 150 కుటుంబాలకు చెందిన వారు శుక్రవారం సీపీఎంలో చేరారు. ఈ సందర్భంగా కేశవాపురంలో వారికి పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడుపుగంటి సమ్మక్క, బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లపై వివక్ష తగదు

భద్రాచలంఅర్బన్: బీఆర్‌ఎస్ అభ్యర్థుల జాబితాలో ముదిరాజ్‌లకు ఒక సీటు కేటాయించకపోవడం సరికాదని తెలంగాణ ముదిరాజ్ మహాసభ పట్టణ అధ్యక్షుడు రాగం నిర్మలనందం అన్నారు. పట్టణంలోని తాతగుడి సెంటర్ శుక్రవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 52 లక్షల మందికి పైగా ముదిరాజ్‌లు ఉండగా, ఒక సీటు కూడా కేటాయించకుండా వివక్ష చూపారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ముదిరాజ్‌ల పాత్రను గుర్తించి ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని, లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు సాయిబోయిన శ్రీనివాసరావు, అంబటి అర్జున, రాగం కొండా, చుక్కా మాధవరావు, పాండవుల చిన్నారావు, పసుపులేటి రవి, అక్కల శ్రీనివాస్, గాదినబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్



తహసీల్దార్‌ను సత్కరిస్తున్న నాయకులు

కరకగూడెం: మండల తహసీల్దార్‌గా నరేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సేనా నాయకులు కలిసి సత్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమరం అనిల్‌కుమార్, వజ్జా జ్యోతిబసు, పోలేబోయిన వెంకటనారయణ, చందా శ్యామ్, రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆలయాల్లో 'శ్రావణ' శోభ!

శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలతో జరుపుకోగా.. ఆలయాల్లో శ్రావణ శోభ సంతరించుకుంది. మహిళలు తెల్ల వారుజామునే తలంటు స్నానం చేసి, నూతన వస్త్రాలు ధరించి పరిసర ప్రాంతాల్లోని ఆలయాలకు క్యూ కట్టారు. అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో బారులుదీరి విశేష అభిషేకాలు, సామూహిక వ్రతాలు, పూజలు నిర్వహించారు. కొందరు ఇంట్లో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మహాలక్ష్మి దివ్య ఆశీస్సులు కలగాలని, సౌభాగ్యం, ఐశ్వర్యాలను కల్పించాలని వేడుకున్నారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. దీంతో ఆలయాలు, ఇళ్లు, విద్యాలయాల్లో భక్తులతో సందడి నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్



అశ్వాపురం: వరలక్ష్మి వ్రత పూజలు చేస్తున్న ఎంపీపీ ముత్తినేని సుజాత



అశ్వారావుపేటరూరల్: శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు



దమ్మపేట: ప్రత్యేక అలంకరణలో..



నారంవారిగూడెంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



గుండాల: రామాలయంలో..



దుమ్ముగూడెం: లక్ష్మీనగరం ఆలయంలో పూజలో పాల్గొన్న మహిళలు



చంద్రుగొండ: శ్రీమహాలక్ష్మి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు

దివ్యాంగులకు కొత్త పింఛన్

ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలంఅర్బన్: దివ్యాంగులకు ఇక నుంచి రూ.4,106 పింఛన్ అందనుంది. ఈమేరకు భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని 1,823 మందికి పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే వీరయ్య శుక్రవారం అందజేశారు. భద్రాచలంలో జరిగిన ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం సభలో రాహుల్‌గాంధీ పింఛన్ పెంచనున్నట్లు ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దివ్యాంగుల పింఛన్‌ను పెంచిందని తెలిపారు. కాగా, ఏడాది నుంచి దివ్యాంగులకు కొత్తగా పింఛన్లు ఇవ్వకపోగా, రుణ యూనిట్లు కూడా తగ్గించారని చెప్పారు. బీఆర్‌ఎస్ నాయకుడు తెల్లం వెంకటరావు మాట్లాడగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్‌తో పాటు అడబాల వెంకటేశ్వరరావు, బలుసు సతీష్, సరెళ్ల వెంకటేష్, యడారి ప్రదీప్, సుధీర్, సరిత, జయ, రూప తదితరులు పాల్గొన్నారు. కాగా, పింఛన్‌ను రూ.3,116నుంచి రూ.4,116కు పెంచిన నేపథ్యాన దివ్యాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు.

బైక్‌ను ఆవిష్కరించిన ఎస్సై

దమ్మపేట: హీరో కంపెనీ నూతనంగా ప్రవేశపెట్టిన గ్లామర్ వాహనాన్ని ఎస్సై రవికుమార్ గురువారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. మండల కేంద్రంలోని శ్రీసాయి వెంగమాంబ హీరో షోరూంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వాహనం ప్రత్యేకతలను వివరించారు. ఈకార్యక్రమంలో మెహన్‌కుమార్, కక్కిరాల అబ్బుస్, సైదా, వలీపాషా, కృష్ణమూర్తి, శ్రీనివాస్, చారి తదితరులు పాల్గొన్నారు.



వాహనాన్ని విడుదల చేస్తున్న ఎస్సై రవికుమార్

వరలక్ష్మీ వ్రతంతో వినూత్న నిరసన..



అశ్వారావుపేటరూరల్: వరలక్ష్మీ వ్రతం చేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు



సమ్మెకు మద్దతు తెలుపుతున్న నాయకులు

అశ్వారావుపేటరూరల్/మణుగూరు రూరల్: తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేసి వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేశారు. సెకండ్ ఏఎన్‌ఎంల సమ్మె 10వ రోజుకు చేరుకోగా.. అశ్వారావుపేటరూరల్ రింగ్ రోడ్ సెంటర్‌లోని సమ్మె శిబిరంలోనే అమ్మవారి చిత్రపటాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. అలాగే ఏఐటీయూసీ ఆధ్వర్యాన మణుగూరు రూరల్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మెకు యువజన కాంగ్రెస్ నాయకులు ధనసరి సూర్య, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వెలగపల్లి జాన్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు ఆర్.లక్ష్మీనారాయణ, సీపీఐ జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారిలు సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు ముక్తేశ్వరరావు, పాదిలి వీరభద్రం, సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, డి.సుధాకర్‌తో పాటు సెకండ్ ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రుణాలు రెన్యూవల్ చేయించుకోవాలి



మాట్లాడుతున్న చైర్మన్ ఎల్లారెడ్డి

దుమ్ముగూడెం: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న రైతులు వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేయించుకోవాలని సంఘం అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి సూచించారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన మహాజన సభలో ఆర్థికసంవత్సరం నివేదికను ఆమోదించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు వడ్డీ చెల్లించి ఖాతాలను రెన్యూవల్ చేయించుకోవాలని, రుణమాఫీ అయిన వారు మళ్లీ రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు యలమంచి శ్రీనివాసరావు, బొల్లి చినవెంకటేశ్వర్లు, బొల్లి సూర్యచంద్రరావు, కాలవ పూర్ణయ్య, పిసోడి వెంకటేష్, పాయం చలపతి, ఉబ్బా భద్రయ్య, అన్నెం శ్రీనివాసరెడ్డి, చాట్ల సరోజినిదేవి, సీఓ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..



జహీరుద్దీన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ములకలపల్లి: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమితుడైన ఎం.డీ.జహీరుద్దీన్‌ను నాయకులు సన్మానించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జహీరుద్దీన్‌ను సన్మానించగా, ఆయన మాట్లాడారు. మండలంలో పార్టీ అభివృద్ధికి నాయకుల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో కోరంపల్లి చెన్నారావు, పేటేటి నర్సింహారావు, బత్తుల అంజి, డాక్టర్ గోపి, బుగ్గారపు సత్యనారాయణ, గాడి తిరుపతిరెడ్డి, పాలకుర్తి రవి, శనగపాటి రవి, సోయం చిన్నారి. ఖాదర్‌బాబా, కుంజా వెంకట్, ఎలకం వెంకటేశ్ పాల్గొన్నారు.

పథకాల అమలులో తెలంగాణ ఆదర్శం

ప్రభుత్వ విప్ కాంతారావు



పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న విప్ కాంతారావు

మణుగూరు రూరల్: సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు. అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఆయన సమావేశంలో ఆయన దివ్యాంగులకు పెన్షన్ పెంపు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మణుగూరు మండలానికి 756మందితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా 3,287మంది దివ్యాంగులకు పత్రాలను అందజేశారు. అనంతరం విప్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రూపురేఖలు మారాయన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అనంతరం దివ్యాంగులతో కలిసి ఆయన భోజనం చేశారు. జెడ్పీటీసీలు పోశం నరసింహరావు, కామిరెడ్డి శ్రీలత, ఎంపీపీలు మంజుభార్గవి, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధితో పేదలకు భరోసా..

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్‌ఎఫ్) అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు. మణుగూరులోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆళ్లపల్లి మండలం మర్కోడుకు చెందిన జి.చరణ్‌కు రూ.2.50లక్షలు, జి.పుల్లమ్మకు రూ.లక్ష విలువైన చెక్కులను శుక్రవారం అందజేసి మాట్లాడారు. అనంతరం క్యాంప్ కార్యాలయం ఎదుట చిరు వ్యాపారం చేసుకుంటున్న మాలోత్ రాజేష్‌కు రేగా విష్ణు మెమొరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గొడుగు అందజేశారు. కాగా, బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామపంచాయితీకి చెందిన కాంగ్రెస్ నాయకులు బర్ల ప్రభాకర్‌రావు బీఆర్‌ఎస్‌లో చేరగా విప్ కాంతారావు బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతేకాకుండా పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావు పంచాయతీరాజ్ అధికారులతో క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూనే గడువులోగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు.

విప్‌పై విమర్శలు సరికాదు..

అశ్వాపురం: బీసీలకు చెక్కుల పంపిణీ సమావేశంలో జరిగిన ఘటనపై కాంగ్రెస్ నాయకులు విప్ రేగా కాంతారావుపై విమర్శలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అన్నారు. స్థానిక బీఆర్‌ఎస్ శుక్రవారం ఆయన మాట్లాడుతూ వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు.

బీజేపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

ఒడిశా ఎమ్మెల్యే ముఖేష్ మహాలింగ్



మాట్లాడుతున్న ముఖేష్ మహాలింగ్

గుండాల: తెలంగాణలో కేసీఆర్ పాలనకు స్వస్తి పలికి, బీజేపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఒడిశాకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే ముఖేష్ మహాలింగ్ తెలిపారు. ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశాల్లో ముఖేష్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి పని చేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తే ఫలితం ఉంటుందని చెప్పారు. అలాగే, ఆదివారం ఖమ్మంలో ఖమ్మంలో జరిగే అమిత్‌షా బహిరంగ సభకు కార్యకర్తలు తరలిరావాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు సోలం సతీష్, బిక్షపతి, జాడి రాజు, శేఖర్, రమేష్, నరేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పరిశీలించుకోవాలి

భద్రాచలం/బూర్గంపాడు: ప్రతీ ఒక్కరు ఓటరు జాబితాలో పేరు, ఇతర వివరాలు పరిశీలించుకోవాలని పినపాక నియోజకవర్గ ఎన్నికల అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీఓ ప్రతీక్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. కొత్తగా ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై దరఖాస్తులు స్వీకరించేందుకు నియోజకవర్గంలోని 241 పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారం ప్రత్యేక క్యాంపులు ఉంటాయని తెలిపారు. ఈమేరకు అర్హులు దరఖాస్తు చేసుకోవడంతో పాటు ఓటర్ల వివరాలు పరిశీలించుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే, ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని బూర్గంపాడు తహసీల్దార్ రాజారావు మరో ప్రకటనలో సూచించారు.

సీసీ రోడ్డు శిలాఫలకం ధ్వంసం

అశ్వాపురం: మండలంలోని మల్లెలమడుగు పంచాయతీ నెల్లిపాక పీఏసీఎస్ కార్యాలయంలో రోడ్డులో సీసీ రోడ్డు ప్రారంభోత్సవ శిలాఫలకం ధ్వంసమైంది. సీడీపీ నిధులతో నిర్మించిన రోడ్డును ఇటీవలే ప్రారంభించారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విజయవంతం చేయండి



మాట్లాడుతున్న బాబయ్య

ములకలపల్లి: బీజేపీ ఆధ్వర్యాన ఆదివారం ఖమ్మంలో జరగనున్న సభను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు అనుమల శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు పాపయ్యగౌడ్, ఏనుగుల రాకేశ్, డాక్టర్ భూక్యా ప్రసాద్, గొట్టిపోళ్ల దుర్గాశ్రీనివాస్, గగులోతు శంకర్, శనగపాటి సీతారాములు, పెండ్యాల అప్పారావు, శనగవరపు రాము పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

మణుగూరు రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యాన శుక్రవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యులు శివకుమార్, దుర్గానరేష్, అనూష పాల్గొని గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేయడమే కాక మందులు పంపిణీ చేశారు. అలాగే, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సీహెచ్‌ఓ వెంకటేశ్వరరావు, సిబ్బంది పుష్పారాణి, జానకి, దయామని, రాంప్రసాద్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని కారుణ్య అనాథాశ్రమంలో చిన్నారులకు డాక్టర్ గోళ్ల వరుణ్‌కుమార్ మనవరాళ్లు జ్యోషిక, తరుణి శుక్రవారం పుస్తకాలు, పెన్నులు, పండ్లు అందజేశారు. అలాగే, ఆశ్రమానికి కావాల్సిన నిత్యావసర సరుకులు అందజేశారని గ్రీన్ భద్రాద్రి సభ్యుడు గోళ్ల భూపతిరావు తెలిపారు.



పండ్లు అందజేస్తున్న జ్యోషిక, తరుణి

సబ్సిడీ గొర్రెలు ఇవ్వాలని వినతి

ములకలపల్లి: అర్హులైన యాదవులందరికీ సబ్సిడీపై ప్రభుత్వం గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శుక్రవారం జరిగిన సంఘం సమావేశంలో పలువురు మాట్లాడారు. గొర్రెల యూనిట్ల కోసం డీడీలు తీసి ఏడాది గడుస్తున్నా ఇవ్వడం లేదని వాపోయారు. అనంతరం స్థానిక పశువైద్యాధికారి రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. నాయకులు గుంట్రు కృష్ణ. సాయిల కృష్ణ, ముళ్లపూడి వీరయ్య, వరుకుటి తిరుపతిరావు, మెంతుల కృష్ణ, ఎర్రగొర్ల చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



పశువైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు